



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
నవంబరు 21, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-





## కేటీఆర్ విచారణకు

# గవర్నర్ గ్రీన్ సిగ్నల్

### ఫార్ములా-ఈ రేస్ ఫండ్స్ వ్యవహారంపై గవర్నర్ అనుమతి

- మాజీ మంత్రిపై ఏసీబీ దర్యాప్తుకు అధికారిక క్లియరెన్స్
- హెచ్ఎండీఏ సొమ్ముల బదిలీపై అక్రమాల ఆరోపణలు
- చార్జ్‌షీట్‌కు నడువు తొలగించిన నిర్ణయం
- అర్విందకుమార్ విచారణకు కేంద్ర అనుమతి పెండింగ్
- ఈవెంట్ ఒప్పందాల్లో నిబంధనల ఉల్లంఘనల హైలైట్
- కాంట్రాక్టుల్లో నిధుల దుర్వినియోగం కేసుల వేగం
- రాజకీయ వాదనల మధ్య కీలక మార్పు చోటు

హైదరాబాద్: ఫార్ములా–ఈ ట్రాక్ చెల్లింపుల కేసులో ప్రధాన మలుపు నెలకొంది. హెచ్ఎండీఏ ఖాతాల నుండి విదేశీ కంపెనీకి బదిలీ చేసిన రూ.54.88 కోట్ల వ్యవహారంపై విచారణ సాగించేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, పురపాలక శాఖ మాజీ అధికారి కేటీ రామారావుపై చర్యలు కొనసాగించడానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి అందించారు. రెండు రోజుల క్రితం పంపిన ఆమోదం వివరాలు బయటకు వచ్చాయి. ప్రతినిధి హోదాతో పాటు మంత్రిత్వ బాధ్యతలు నిర్వహించిన కాలంలో జరిగిన నిర్ణయాలపై ఏసీబీ విచారణకు ముందు అవశ్యక అనుమతి కోరింది. ఆ అభ్యర్థనకు సమ్మతినిచ్చిన తాజా పరిణామంతో దర్యాప్తు వేగం పెరగనుంది. ఈ నిర్ణయం డాక్యుమెంటేషన్ పూర్తయిన వెంటనే చార్జ్‌షీట్ దిశ స్పష్టమవుతుంది. అయితే ఏ–2గా ఉన్న ఐఏఎస్ అధికారి అర్విందకుమార్ విషయానికి వస్తే డీవోపీటీ అనుమతి లేకపోవడంతో ప్రక్రియ ఇంకా కొనసాగలేదని సంబంధిత అధికారులు తెలిపారు. ఈ సంఘటనకు పూర్వవృత్తాంతం 2022 ఫిబ్రవరిలో

(మిగతా 2వ పేజీలో)

# రాష్ట్రపతి-గవర్నర్లకు టైమ్‌లిమిట్ సరికాదు: సుప్రీంకోర్టు

- బిల్లులపై నిర్ణయం తీసుకోవడంలో రాజ్యాంగాధికారులకు స్వతంత్ర అధికారం
- మంత్రి మండలి సూచన తప్పనిసరి కానప్పటికీ నిరవధిక ఆలస్యం అనుచితం
- అసెంబ్లీకి తిరిగి పంపాలి లేదా రాష్ట్రపతికి రిఫర్ చేయాలి
- డెడ్‌లైన్ మించితే బిల్లు స్వయంగా ఆమోదమైనట్లే అన్న భావన రాజ్యాంగ విరుద్ధం
- నిర్ధారణ లేకుండా పెండింగ్‌లో పెడితే కోర్టుల జోక్యం సాధ్యం
- రాజ్యాంగ ధర్మాసనపు సమగ్ర తీర్పుతో కీలక అంశాలపై స్పష్టత

న్యూఢిల్లీ, నవంబరు 20 : రాష్ట్ర ప్రభు త్వాలు పంపించే బిల్లులపై రాష్ట్రపతి, గవ ర్నర్లు నిర్ణయం తీసుకునే వ్యవధికి కోర్టులు గ డువు విధించలేవని భారత ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని అయిదుగురు జడ్జిల రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. బిల్లు ఆమోదంపై గవర్నర్ తన స్వంత అభిప్రాయం మేరకు వ్యవహ రించవచ్చుని, కానీ కారణం లేకుండా నిరవ ధికంగా నిలిపివేయడం సరైందికాదని ధర్మా సనం అభిప్రాయపడింది. రాష్ట్ర శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు ఎంతకాలం పెండింగ్‌లో ఉంచవచ్చన్న వివాదంపై, ద్రౌపది ముర్ము రాజ్యాంగంలోని 143వ

(మిగతా 2వ పేజీలో)






## రిజర్వేషన్లు 50% మించకుండా..

ప్రభుత్వానికి డెడికేషన్ కమిషన్ నివేదిక

# దానం, కడియంకు మరోసారి నోటీసులు

### బీఆర్ఎస్ అనర్హత పిటిషన్లపై వెంటనే అఫిడవిట్ ఇవ్వాలని ఆదేశం

### సుప్రీం గడువు నేపథ్యంలో విచారణ వేగం

హైదరాబాద్, నవంబరు 20 : బీఆర్ఎస్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిలకు స్పీకర్ ప్రసాద్‌కుమార్ మరోసారి నోటీసులు జారీ చేశారు. పిటిషన్‌లపై అఫిడవిట్ రూపంలో తమ వివరణ వెంటనే అందించాల్సిందిగా స్పీకర్ ఆదేశించినట్లు సమాచారం. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దాఖలు చేసిన ఫిర్యాదుల్లో, తమ పార్టీ టికెట్‌పై గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరారని, వారిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ స్పీకర్‌ను ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ కేసులపై సుప్రీం కోర్టు కూడా జోక్యం చేసుకుని, అక్టోబర్ 31లోపు విచారణ పూర్తిచేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. స్పీకర్ కార్యాలయం ఆ గడువును పొడగించాలని కోరగా, బీఆర్ఎస్ మళ్లీ కోర్టు వెళ్లడంతో, నాలుగు వారాల్లో విచారణను పూర్తిచేయాలని అత్యున్నత న్యాయస్థానం మరోసారి సూచించింది. ఈ నేపథ్యంలో పది మందిలో ఎనిమిది మంది ఇప్పటికే అఫిడవిట్ సమర్పించారు వారి పై పిటిషన్ల విచారణను స్పీకర్ పూర్తి చేశారు పోచారం శ్రీనివాసరెడ్డి, అరికెపూడి గాంధీల కేసులు కూడా గురువారం ముగిశాయి ఇప్పుడు ఆ ఎనిమిది పిటిషన్లపై స్పీకర్ నిర్ణయం

(మిగతా 2వ పేజీలో)






## మోదీ సాధించిన పురోగతిని ఎందుకు చూడట్లేదు

- కాంగ్రెస్‌తో చేతులు కలిపిన కారణం ఏమిటో దేశానికి చెప్పండి
- పదవులను వదిలే ధైర్యం ఉంటే ముందుగా రాజీనామా చేసి మాట్లాడండి
- కేటీఆర్‌పై ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ ఆమోదం సరైన చర్యే: బండి సంజయ్

## పదోసారి బీహార్ సీఎంగా నితీశ్

మంత్రులుగా 26 మంది ప్రమాణం!



## అణుయుద్ధం జరగకుండా అడ్డుకున్నా..

భారత్-పాక్‌పై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు





# చుక్కా రామయ్య ఐఐటీ శిక్షణలో మార్గసూచకుడు

### జీవన పంథా ఎన్నో మందికి దీపస్తంభం

### ఇటీవలి తరాలకూ మార్గదర్శకుడిగా నిలిచిన గురువు

అంబర్‌పేట, నవంబర్ 20:దవిద్యావేత్త చుక్కా రామయ్య వంటి వారసత్వం తరతరాలకు ఆదర్శమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందించారు. ఆయన జీవితం వేలాది మంది విద్యార్థులకు ప్రేరణగా నిలిచిందని, భవిష్యత్తు తరాలు కూడా ఇలాంటి గురువుల విలువను గుర్తుంచుకుంటాయని చెప్పారు. చుక్కా రామయ్య 100వ జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం విద్యానగర్‌లోని ఆయన నివాసాన్ని సందర్శించిన కేటీఆర్, పూలబొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ "తెలుగు రాష్ట్రాల నుంచి ఐఐటీల్లో చదివి ప్రపంచ దేశాలలో స్థిరపడిన ఎన్నో వేల మంది విద్యార్థుల వెనుక ఉన్న దారిదీపం చుక్కా రామయ్యగారు. ఆయన తర్ఫీదు యువతను గ్లోబల్ స్థాయిలో నిలబెట్టింది" అని పేర్కొన్నారు. ఒక అధ్యాపకుడిగానే కాకుండా, ఐఐటీ ప్రవేశ పరీక్షల్లో తెలుగు రాష్ట్రాలకు దిశా నిర్దేశం చేసిన వ్యక్తి అని, శాసనమండలిలో కూడా ఆయన సేవలు

(మిగతా 2వ పేజీలో)





# కార్తీక మాసం ముగింపు రోజు పాతాళ గంగలో పుణ్య స్నానాలు

## బ్రహ్మశ్రీ శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో సాక్షి గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : కార్తీక మాసం ముగింపు రోజు శ్రీ శ్రీశైల మల్లికార్జున స్వామి సన్నిధికి చేరుకొని బ్రహ్మశ్రీ పగిడిమర్రి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో పాతాళ గంగలో పుణ్య స్నానాలు చేసే సాక్షి గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన, యాదాద్రి భువనగిరి జిల్లా వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గోల్లూరి గణేష్ సాగర్, కోట శివకుమార్, అక్కనపల్లి వీరయ్య, అనిరుద్ధి శర్మ తదితరులు శ్రీశైల క్షేత్రంలోని సాక్షి గణపతి, భ్రమరాంబ మల్లికార్జున్ స్వామి, చత్రపతి శివాజీ స్పూర్తి కేంద్రం, పంచదార పాలధార పంచదార, బయలు వీరభద్ర స్వామి, పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించినారు

# రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ పార్టీని విమర్శించడం ఖండిస్తున్నాం

### చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 20 : 15 కోట్ల విలువైన భూమిని కాజేసి అరెస్ట్ అయి జైలు పాలై రాజకీయంగా కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తున్నారన్నడం సంస్కారం కాదని చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల,మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహ గౌడ్ మాట్లాడుతూ.. యాదాద్రి భువనగిరి జిల్లాలోని దండు మల్కాపురంలో 15 కోట్ల విలువచేసే సర్వేనెంబర్ 42 లో మూడు ఎకరాల ఐదు గుంటల భూమిని నకిలీ పత్రాలు తయారుచేసి రిజిస్ట్రేషన్ చేసుకున్న కేసులో భీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గిర్కాటి నిరంజన్ గౌడ్, బుధవారం అరెస్ట్ అయ్యి జైలుకు వెళ్లడంతో, బీఆర్ఎస్ నాయకులు చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులపై విమర్శిస్తూ.. ధర్నా కార్యక్రమం నిర్వహించడం విడ్డూరమని అన్నారు. తప్పుచేసి జైలుకెళ్ళి రాజకీయ లబ్ధి కోసం ఇతరులపై బురద జల్లడం ఎంతవరకు సమంజసం కాదని అన్నారు. అప్పుడు అధికారంలో ఉంది వారేనని దానినే అదునుగా చేసుకొని ఆ పార్టీ చౌటుప్పల మండల అధ్యక్షుడు ఇంతటి ఘనకార్యానికి పూనుకున్నాడని విమర్శించారు.ధర్మం, దానం అంటేనే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని, అంతటి రికార్డ్సైన నాయకుడి



బాటలో కాంగ్రెస్ నాయకులందరూ ప్రజల సేవ కోసమే పని చేస్తున్నట్లు వారు తెలిపారు. సర్వే నెంబర్ 42 లో 3.05 ఎకరాల భూమిని నకిలీ 13-బి, నకిలీ ప్రొసీడింగ్స్, నకిలీ డాక్యుమెంట్స్ సృష్టించి అట్టి భూమిని కాజయాలనుకున్న మహా ఘనుడు నిరంజన్ రెడ్డి అని అన్నారు. ఇదంతా బహిర్గతం కావడంతో తప్పు తమదే అని తెలుసుకొని తమదు కానట్లుగా ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి, ఏదో ఒక బురద జల్లాలననే ఉద్దేశంతో ఇలాంటి దుష్ప్రచారాలు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యంగా భూమిని కాజయాలను కునే సదుద్దేశంతో రికార్డులలో పేజీని చించింది, అది కుల ధ్రువీకరణ పత్రమని పోలీసులు నిర్ధారించారు. ఇదిలా ఉంటే అప్పటి తహసీల్దార్‌లు, వీఆర్వోలు, ఆర్ఐ తమ పేర్లతో చూపిన నివేదికలు తాము ఇవ్వలేదని లిఖితపూర్వకంగా తెలుపడంతో అసలు విషయం తేటతెల్ల మైందని తెలిపారు. ఈ నకిలీ పత్రాలను ఆధారంగా చేసుకుని బినామీలు సృష్టించి, చివరకు భూమిని కాజేయాలనుకున్న బి ఆర్ స్ నాయకుడు గిర్కాటి నిరంజన్ గౌడ్,దీనికి సహకరించిన రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ రాజేష్, భోగినేని మోహన్ రావు, నరేందర్ రెడ్డి చట్టం ముందు తలవంచక తప్పలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడైనా ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటుందని, కానీ ప్రజల సొమ్మును కాజేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ కాదని అన్నారు. ఇప్పటికైనా భీఆర్ఎస్ నాయకులు ఇలాంటి తప్పుడు ఆరోపణలు మానుకోవాలని అన్నారు. ఇదంతా ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తున్నారని, మాపై భీఆర్ఎస్ నాయకులు తప్పుడు దృశప్రచారాలు చేస్తే ఖబడ్దార్ సహించేది లేదని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, మాజీ చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, నాయకులు చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, బాబా షరీఫ్,బొంగు జంగయ్య గౌడ్, చెన్నగోని అంజయ్య గౌడ్, దుబ్బాక ఆకాష్ రెడ్డి, పబ్బు శ్రీకాంత్, మలిగే మల్లేష్, భార్గవ్, కరీం, సంజీవరెడ్డి, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# పదోసారి బిహార్ సీఎంగా నితీశ్!... మంత్రులుగా 26 మంది ప్రమాణం!

పట్నా: జనతాదళ్ (యునైటెడ్) అధ్యక్షుడు నితీష్ కుమార్ గురువారం పట్నాలోని గాంధీ మైదానంలో రికార్డు స్థాయిలో 10వ సారి బిహార్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డిఎ)కి చెందిన పలువురు సీనియర్ నేతలు, ఎన్‌డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. సీఎం నితీష్ కుమార్‌తో పాటు జేడీయూ ఎమ్మెల్యేలు విజయ్ కుమార్ చౌదరి, అశోక్ చౌదరి, శ్రావణ్ కుమార్, లేషి సింగ్, మొహ్మద్ జమాఖాన్, బీజేపీ ఎమ్మెల్యేలు సంజయ్ సింగ్, రామనిషాద్, నితిన్ నబీన్, అరుణ్ శంకర్ ప్రసాద్, సురేంద్ర మెహతా, లఖేంద్ర కుమార్ రోషన్, నారాయణ ప్రసాద్, శ్రేయసి సింగ్ తదితరులు మంత్రులుగా ప్రమాణం చేశారు. దీనికిముందు నితీష్ ఎన్‌డీఏ మద్దతుతో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ నుంచి అనుమతి తీసుకున్నారు. అమెరికా అధినేత డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారత్-పాకిస్థాన్ సంబంధాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య అణుయుద్ధం జరగకుండా తానే అడ్డుకున్నానని, 350 శాతం భారీ సుంకాలు విధిస్తానని బెదిరించడంతోనే ఇది సాధ్యమైందని ఆయన అన్నారు. యుద్ధానికి వెళ్లడం లేదంటూ ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా తనకు ఫోన్ చేసి చెప్పారని ట్రంప్ పేర్కొన్నారు. సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ హాజరైన యూఎస్-సౌదీ ఇన్వెస్ట్‌మెంట్ ఫోరమ్‌లో ఆయన మాట్లాడారు. "వివాదాలను పరిష్కరించడంలో నేను నిపుణుడిని. భారత్, పాకిస్థాన్ అణ్వాయుధాలతో యుద్ధానికి సిద్ధమయ్యాయి. మీరు యుద్ధం చేసుకోవచ్చు, కానీ రెండు దేశాలపై 350 శాతం సుంకాలు విధిస్తానని చెప్పాను. అణు ధూళి లాస్ ఏంజిల్స్‌పై తేలియాడటాన్ని నేను చూడలేను" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. లక్షలాది మంది ప్రాణాలను కాపాడినందుకు పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా తనకు ఫోన్ చేసి ధన్యవాదాలు తెలిపారని ట్రంప్ చెప్పారు. ఈ ఏడాది మే నెల నుంచి ట్రంప్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఇది 60 సార్లకుపైనే. అయితే, ఈ విషయంలో మూడో వ్యక్తి మధ్యవర్తిత్వాన్ని భారత్ మొదటి నుంచి ఖండిస్తూ వస్తోంది. పహల్గామ్ దాడికి ప్రతీకారంగా, పాకిస్థాన్, పీవోకేలోని ఉగ్ర స్థావరాలపై భారత్ మే 7న 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. ఆ తర్వాత మే 10న ఇరు దేశాల డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంవో) మధ్య జరిగిన ప్రత్యక్ష చర్చల ఫలితంగానే కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని భారత్ స్పష్టం చేసింది. ఇందులో మరెవరి ప్రమేయం లేదని తేల్చిచెప్పింది.



# కేటీఆర్ విచారణకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్



హుస్సేన్‌సాగర్ వద్ద జరిగిన ఫార్ములా-ఈ ఈవెంట్‌తో మొదలైంది. బ్రిటిష్ సంస్థ, దేశీయ భాగస్వామి ఏస్ నెక్స్ట్ జెన్, మున్సిపల్ శాఖ మధ్య సీజన్ 9-12 నిర్వహణ కోసం ఒప్పందం కుదిరింది. ట్రాక్ పనులు, ప్రాథమిక సదుపాయాల ఏర్పాటుకు ఎంఏయూడీ భాధ్యతలు తీసుకుంది. సీజన్ 9 తర్వాత భాగస్వామ్య సంస్థల మధ్య విభేదాలు ఉద్భవించగా చెల్లింపులపై వివాదం తలెత్తింది. అదే సమయంలో కొత్త ఒప్పందం కేటీఆర్ ఆదేశాల మేరకు అర్వింద్‌కుమార్ ఆధ్వర్యంలో కుదిరింది. ఈవెంట్ స్పాన్సర్ ఫీజులు, పన్నులు కలిపి చెల్లించాల్సిన 110 కోట్లతో పాటు మున్సిపల్ సేవల కోసం మరో 50 కోట్లు ఖర్చు చేయడానికి ఒప్పందం అమల్లోకి వచ్చింది. హెచ్ఎండీఏ బోర్డు ఆమోదం పొందిన సొమ్ముల నుంచి 2023 అక్టోబరులో ఫార్ములా-ఈ ఆపరేషన్స్‌కు విదేశీ కరెన్సీ రూపంలో 45.71 కోట్లు ట్రాన్స్‌ఫర్ చేశారు. ఆర్బీఐ నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఈ లావాదేవీపై ఐటీ శాఖ 8.07 కోట్ల జరిమానా విధించడంతో నిధుల దుర్వినియోగం 54.88 కోట్లకు చేరిందని ఏసీబీ ఎఫ్ఐఆర్ పేర్కొంది. ఈ కారణాల వల్ల కొత్త ప్రభుత్వంతో ఏసీబీ కేసు నమోదు చేసింది. మొత్తం పది మంది ఈ వ్యవహారంలో నిందితులుగా ఉన్నారు. రెండు విడతలుగా కీలక అధికారుల నుంచి వివరణలు సేకరించారు. విదేశీ సంస్థ ప్రతినిధులతో ఆన్‌లైన్ ద్వారా కూడా ప్రశ్నలు జరిపారు. జూబ్లీహిల్స్ ప్రచారంలో ఈ కేసు ప్రస్తావించిన సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యల నేపథ్యంలో విచారణ అనుమతి రాజకీయ వాదనలకు కేంద్రంగా నిలిచింది. బీజేపీ-బీఆర్ఎస్ మధ్య కుమ్మక్కు ఆరోపణలకు వ్యతిరేకంగా తాజా పరిణామం స్పష్టతనిచ్చిందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలిపారు.

# దేశవ్యాప్తంగా సన్నబియ్యం పథకం అమలు చేయాలి

తదుపరి చర్యలు తీసుకుంటామని జోషి స్పందించారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ సమావేశంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులు భాగమయ్యారు. రాష్ట్రం భరించిన లెవీ ధాన్య వ్యయానికి సంబంధించిన రూ.1,468 కోట్ల బకాయిలు, అలాగే పీఎంజీకేఏవై అయిదో విడతకు సంబంధించిన రూ.343.27 కోట్ల విడుదల కోసం సీఎం అభ్యర్థించారు. అదనంగా, కేంద్ర సంస్థలు స్వీకరించే బాయిల్డ్ రైస్ పరిమాణాన్ని 10 ఎల్ఎంటీల మేర విస్తరించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. రాబోయే సీజన్‌లో మిల్లింగ్ కార్యక్రమాలకు ఇచ్చిన గడువును పొడిగించాలని కోరారు. నిల్వ సమస్యలు అధిగమించేందుకు అదనపు రైల్వే ర్యాకులు, పెరిగిన గోదాం సామర్థ్యానికి కేంద్ర సహాయం అవసరమని పేర్కొన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, అధిక దిగుబడి ఉన్నప్పటికీ కేంద్రం నిర్ణయించిన కొనుగోలు పరిమితి తక్కువగా ఉండటంతో రైతులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు. కనిష్ట పరిమితిని 80 ఎల్ఎంటీలకు పెంచాలని రాష్ట్రం కోరింది. ఈ ప్రతిపాదనలను అనుకూలంగా పరిశీలిస్తామని జోషి హామీ ఇచ్చారు. ఇక నల్లగొండలో ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి జోషి, పేద కుటుంబాలకు ఐదు కిలోల ధాన్యం అందించే జాతీయ పథకం 2030 వరకు కొనసాగుతుందని తెలిపారు. సభ అనంతరం నాయకుల మధ్య జరిగిన చమత్కార సంభాషణ అక్కడ నవ్వులు పూయించింది.

# రిజర్వేషన్లు 50% మించకుండా.. ప్రభుత్వానికి డెడికేషన్ కమిషన్ నివేదిక

తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై డెడికేషన్ కమిషన్ గురువారం రాష్ట్ర ప్రభుత్వానికి కీలక నివేదికను సమర్పించింది. రిజర్వేషన్లు 50 శాతం మించకుండా సిఫారసు చేసింది. రిజర్వేషన్ల అంశాన్ని తేల్చడానికి ప్రభుత్వం డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో పంచాయతీలు, వార్డుల వారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా నివేదిక సమర్పించింది. డెడికేషన్ కమిషన్ నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేయనుంది. ఈ నెల 24వ తేదీలోపు ఎన్నికల తేదీలను ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇటీవల హైకోర్టు ఆదేశించింది. ఈ క్రమంలో అదే రోజున విచారణ జరపనుంది. ఈ నేపథ్యంలో ఈ నెల 24న హైకోర్టు విచారణకు ముందే రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రక్రియను పూర్తి చేయాలని నిర్ణయించింది. ఈ నెల 24 లేదా 25న షెడ్యూల్ ప్రకటించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధమైంది. తెలంగాణ వ్యాప్తంగా 12,733 పంచాయతీలు, 1,12,288 వార్డుల్లో డిసెంబర్ 16 వరకు మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు పూర్తి చేసేలా కసరత్తు చేస్తోంది.

# కేటీఆర్‌పై తప్పుడు కేసులు రేవంత్‌కు రాక్షసానందం: హరీష్

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ అధ్యక్షుడు కేటీఆర్‌పై ప్రభుత్వం పెట్టిస్తున్న కేసులు పూర్తిగా రాజకీయ ప్రతీకారమేనని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు ఘాటుగా మండిపడ్డారు. ఫార్ములా ఈ రేసు కేసులో విచారణకి గవర్నర్ అనుమతి ఇవ్వడంపై స్పందించిన ఆయన, "ఇది సూటి రాజకీయ కక్షాచరణకు పరాకాష్ట" అని వ్యాఖ్యానించారు. "రాజ్యాంగ పదవిలో ఉన్న ఓ ముఖ్యమంత్రి ప్రశ్నించే స్వరాలను అణగదొక్కడానికి ఇలా వ్యవహరించడం అత్యంత దుర్వినియోగం. ఫార్ములా ఈ ఈవెంట్‌ను అత్యంత పారదర్శకంగా నిర్వహించినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం రెండు ఏళ్లుగా కృత్రిమ ఆరోపణలు తయారు చేస్తోంది." హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను ప్రపంచానికి చాటిన కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులు ఫ్యాబ్రికేట్ చేస్తూ ఇబ్బంది పెట్టడం మాత్రమే రేవంత్ లక్ష్యమని హరీష్ ఆరోపించారు. "ప్రభుత్వ వైఫల్యాలపై కేటీఆర్ నిరంతరం ప్రశ్నిస్తుండటం వల్లనే తప్పుడు కేసులు పెట్టి రాక్షసానందం పొందుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా రూపొందించిన ఈ చిల్లర రాజకీయ డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారు." అని ఆయన వ్యాఖ్యలు చేశారు.

# అణుయుద్ధం జరగకుండా అడ్డుకున్నా.. భారత్-పాక్‌పై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

అమెరికా అధినేత డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారత్-పాకిస్థాన్ సంబంధాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య అణుయుద్ధం జరగకుండా తానే అడ్డుకున్నానని, 350 శాతం భారీ సుంకాలు విధిస్తానని బెదిరించడంతోనే ఇది సాధ్యమైందని ఆయన అన్నారు. యుద్ధానికి వెళ్లడం లేదంటూ ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా తనకు ఫోన్ చేసి చెప్పారని ట్రంప్ పేర్కొన్నారు. సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ హాజరైన యూఎస్-సౌదీ ఇన్వెస్ట్‌మెంట్ ఫోరమ్‌లో ఆయన మాట్లాడారు. "వివాదాలను పరిష్కరించడంలో నేను నిపుణుడిని. భారత్, పాకిస్థాన్ అణ్వాయుధాలతో యుద్ధానికి సిద్ధమయ్యాయి. మీరు యుద్ధం చేసుకోవచ్చు, కానీ రెండు దేశాలపై 350 శాతం సుంకాలు విధిస్తానని చెప్పాను. అణు ధూళి లాస్ ఏంజిల్స్‌పై తేలియాడటాన్ని నేను చూడలేను" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. లక్షలాది మంది ప్రాణాలను కాపాడినందుకు పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా తనకు ఫోన్ చేసి ధన్యవాదాలు తెలిపారని ట్రంప్ చెప్పారు. ఈ ఏడాది మే నెల నుంచి ట్రంప్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఇది 60 సార్లకుపైనే. అయితే, ఈ విషయంలో మూడో వ్యక్తి మధ్యవర్తిత్వాన్ని భారత్ మొదటి నుంచి ఖండిస్తూ వస్తోంది. పహల్గామ్ దాడికి ప్రతీకారంగా, పాకిస్థాన్, పీవోకేలోని ఉగ్ర స్థావరాలపై భారత్ మే 7న 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. ఆ తర్వాత మే 10న ఇరు దేశాల డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంవో) మధ్య జరిగిన ప్రత్యక్ష చర్చల ఫలితంగానే కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని భారత్ స్పష్టం చేసింది. ఇందులో మరెవరి ప్రమేయం లేదని తేల్చిచెప్పింది.



## త్రాగునీరు సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోండి: ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 20 : మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నివాసంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జలపల్లి మున్సిపాలిటీ, తుక్కుగూడ మున్సిపాలిటీ, పరిధిలో త్రాగునీటి సరఫరా సమస్యలపై హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవలి కొన్ని రోజులుగా పలు కాలనీల్లో త్రాగునీరు అనుకున్న స్థాయిలో అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయాన్ని ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే చర్యలు తీసుకొని తక్షణమే ఆయా ప్రాంతాలకు త్రాగునీరు అందించాలని ఆమె ఆదేశించారు. ప్రజలకు నిరంతరంగా సరిపడినంత మంచి నీరు అందించేందుకు అదనపు పైప్‌లైన్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు సమావేశంలో వెల్లడించారు. నీటి సరఫరాను మరింత బలోపేతం చేసి ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని ఎస్ టి పి పనులకు కూడా ఆరా తీశారు ఎమ్మెల్యే స్పష్టమైన దిశానిర్దేశాలు జారీ చేశారు. హెచ్ఎండబ్ల్యూఎస్ డైరెక్టర్ సుదర్శన్, సుజాత, చీఫ్ జనరల్ మేనేజర్ వినోద్ కుమార్, డిప్యూటీ జనరల్ మేనేజర్ నిసార్ అహ్మద్, సిజిఎం సంతోష్ కుమార్, కోడి, డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్, మణికొండ శ్రీనివాస్ రెడ్డి సిజిఎం తదితర అధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి జయత్ సింగ్ ను కలిసిన జూపల్లి రాములు



కల్వకుర్తి, నవంబర్ 20 వార్త మిర్రర్ ప్రతినిధి:-కేంద్ర మంత్రి జయంత్ సింగ్‌ను జూపల్లి రాములు మర్యాదపూర్వకంగా హైదరాబాదులో కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనతో పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. ముఖ్యంగా కల్వకుర్తి నియోజకవర్గంలో యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరమని, ఈ శిక్షణల ద్వారా స్థానిక నిరుద్యోగులకు పరిశ్రమలు మరియు సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పించాల్సిందిగా జూపల్లి రాములు కోరారు.



## నియోజకవర్గ సమస్యల పై జిల్లా కలెక్టర్‌తో చర్చ

### - ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు


కల్వకుర్తి, నవంబర్ 20 వార్త మిర్రర్ ప్రతినిధి:-నాగర్ కర్నూల్ జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సమస్యల పై జిల్లా కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యులు అయిన జిల్లెల్ల రాములు పాల్గొని సభలో కల్వకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలపై దృష్టి సారించడం కోసం వినతిపత్రం కలెక్టర్‌కి అందజేశారు. జిల్లా కలెక్టర్ ఆ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తారని సానుకూలంగా స్పందించారు.



## అమావాస్య సందర్భంగా శ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో హెూమం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామంలో కార్తీక మాసం చివరి రోజు,అమా వాస్య సందర్భంగా ప్రాచీన పురాతన శివాలయం లో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో,అభిషేకాలు, హెూమం నిర్వహించడం జరిగింది. శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు ఎరుకుల రామదాసు గౌడ్ మాట్లాడుతూ దేవాలయ ప్రాంగణంలో హెూమం నిర్వహించడం జరిగింది, గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు కొండూరు నరసింహ శర్మ, గడ్డం సత్యమూర్తి, దోర్నాల బిక్షపతి,గజ్జెల వెంకన్న, గజ్జెల శ్రీను,గడ్డం నరేందర్,గడ్డం శ్రీరామకృష్ణ, వుర కరుణాకర్, దోర్నాల భాస్కర్,చిలివేలు శివకుమార్ మరియు గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## కొత్తపేట పరిసరాలలో అయ్యప్ప పాట చిత్రీకరణ



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 20 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కొత్తపేట నాగాలయం పరిసరాలలో అయ్యప్ప పాట చిత్రీకరణ కళాత్మకంగా జరిగింది. శ్రీరాముల సత్యనారాయణ రచన, గానంతో రూపొందిన ఈ అయ్యప్ప భక్తి గీతం సత్తన్న పాటలు యూట్యూబ్ ఛానల్ ద్వారా త్వరలో విడుదల కానుంది. ఈ చిత్రీకరణలో కడకుంట్ల సాత్విక్ అయ్యప్ప స్వామి పాత్రలో నటించగా, అయ్యప్ప భక్తుడిగా శ్రీరాముల సత్యనారాయణ నటించారు. కెమెరామెన్ సాయి ప్రత్యేక దృశ్యాలను చిత్రీకరించారు. భక్తి భావం నిండిన ఈ గీతం భక్తులను ఆకట్టుకుంటుందని నిర్వాహకులు తెలిపారు.

# అమాయక ప్రజలే టార్గెట్ ఆలోచించండి.. మోసపోకండి

### తక్కువ ధరకే బంగారం అంటూ

### మోసాలకు పాల్పడుతున్న ఘరానా మోసగాడి అరెస్టు

### డి ఎస్పి రాజశేఖర్రాజు

### రూ.5లక్షలు, 200 గ్రాముల నకిలీ బంగారపు బిల్లలు, రూ.7లక్షల కారు, స్మార్ట్ ఫోన్, ఒక కుండ స్వాధీనం



మిర్యాలగూడ నవంబర్ 20:-( వార్త మిర్రర్) : నకిలీ బంగారంతో ప్రజలను మోసం చేస్తున్న కర్ణాటకకు చెందిన గోవిందప్ప పోలీసులు అరెస్టు చేసినట్టు మిర్యాల గూడ డిఎస్పి రాజశేఖర్రాజు తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక పోలీసు సబ్ డివిజన్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో, ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలతో తన పర్యవేక్షణలో సిసిఎస్ ఇన్స్పెక్టర్. ఎం.జితేంద్రరెడ్డి, చంద్రశేకర్ రెడ్డి సిసిఎస్ సిబ్బందిలతో ప్రత్యేకబృందాలను ఏర్పాటు చేసి నిందితులను గాలించారన్నారు. ప్రధాన నిందితుడు గోవిందప్పను నల్లగొండ సీసీఎస్, మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు అరెస్టు చేసినట్టు తెలిపారు. కోరచర హల్లి, హురులికలు, కుడ్లిగి, బళ్ళారి జిల్లా, కర్ణాటక స్టేట్ బళ్ళారి జిల్లా కోరచర హల్లి, హురులికలు, కుడ్లిగిలకు చెందిన గోవిందప్ప, పరారీలో ఉన్న నిందితులు మహేష్, లోహిత్, నాగప్ప,ప్రసన్నగంగప్ప నేరం చేయు విదానం తెలుపుతూ సులభంగా డబ్బులు సంపాదించాలనే దురుద్దేశంతో వివిధ ప్రాంతాలకు తిరుగుతూ అమాయక ప్రజలను గుర్తించి వారి వివరాలను ముందుగా తెలుసుకొని, వారికి పరిచయస్తుడుగా మాట్లాడి వారికి ఏదో ఒక పేరు చెప్పి, ప్రస్తుతం బంగారం ధర ఎక్కువ ఉండటంతో తక్కువ ధరకే ఇస్తానని నమ్మించి మోసం చేసి సులభంగా డబ్బులు సంపాదిస్తున్నారు. అదే విధంగా మిర్యాలగూడ పట్టణంలో పరిసర ప్రాంతాలలో జగిత్యాల జిల్లాలోని కోరుట్ల టౌన్ కు చెందిన కారపు శ్యామ్ సుందర్ అను వ్యక్తిని మోసం చేసి, తీవ్ర భయభ్రాంతులకు గురిచేసి బెదిరించి, బలవంత పెట్టి శ్యామ్ సుందర్ నుండి 12 లక్షల రూపాయలు గుంజుకొని టాటా టియాగో కార్ నెంబర్ కెఎ 35-పి-0914 లో వెళ్ళిపోయినారు. జరిగిన విషయంపై ఫిర్యాదుదారుడు కంప్లయింట్ చేయగా మిర్యాలగూడ టూ టౌన్ పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసినట్టు తెలిపారు. గురువారం ఉదయం 6 గంటల సమయంలో మిర్యాలగూడ పట్టణంలోని అద్దంకి-నార్కెట్పల్లి స్టేట్ హై వే బైపాస్ రోడ్డు శ్రీ కృష్ణపట్నం హెూటల్ అవతల రోడ్ వద్ద వాహనా తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానా స్పదంగా కనిపించిన కర్నాటక రిజిస్ట్రేషన్ నంబరున్న గ్రే కలర్ టాటా టియాగో కారును ఆపి విచారించగ, ఇతడిని నకిలీ బంగారంతో అమాయక ప్రజలను మోసగిస్తున్న గోవిందప్ప కొరచల్, నివాసం కోరచర హల్లి, హురు లికలు, కుడ్లిగి, బళ్లారి జిల్లా, కర్ణాటక స్టేట్ గా గుర్తించి అతనిని పట్టుకొని స్థానిక జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచినట్టు తెలిపారు. కేసును చేదించిన మిర్యా లగూడ డిఎస్పి కే.రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో సిసిఎస్ ఇన్స్పెక్టర్ ఎం.జితేందర్ రెడ్డి, చంద్ర శేకర్ రెడ్డి, మిర్యాలగూడ ఇన్స్పెక్టర్ జె.సోమనర్సయ్య టు టౌన్, ఎస్ఐలు బి.రాంబాబు, సిసిఎస్ ఎస్ఐ విజయ్ కుమార్, సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్ గిరి, పుష్పగిరి, కానిస్టేబుల్ వెంకట్, మహేష్, సాయి, ఏండీ.అక్బర్, ఎం. రామకృష్ణ, జి.లక్ష్మయ్య, ఎన్. రాజశేఖర్ రాజులను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పవర్ ప్రత్యేకంగా అభినందించారు. ఎవరైనా ఈ విధంగా మోస పోయినట్లు అయితే దైర్యంగా ఫిర్యాదు చేయవచ్చునని జిల్లా ఎస్పి అన్నారనీ తెలిపారు. ప్రజలు ఫోన్ నెం. 8712670162,8712670163 నల్గొండజిల్లాక్రైమ్‌పోలీసుస్టేషన్ తెలపాలన్నారు.

# మావోయిస్టులను చంపుతు నరహంతకులుగా మారుతున్న బిజెపి

### పేద ప్రజల కోసం పోరాటాలు చేశాం చేస్తున్నాం

### డిసెంబర్ 26న ఖమ్మంలో శతాబ్ది ముగింపు ఉత్సవాల

### బహిరంగ సభకు లక్షలాదిగా తరలిరావాలి

### మిర్యాలగూడలో సిపిఐ ప్రచార బస్సు జాత: ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం




మిర్యాలగూడ నవంబర్ 20: - (వార్త మిర్రర్) సామ్రాజ్యవాదానికి, పెట్టిబడిదారులకు, భూసామ్య పెత్తందారులకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజలను చైతన్యం చేసి ప్రజాద్యమాలు నడిపింది సీపీఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి, ఎం ఎల్ సి నెల్లికంటి సత్యం అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణానికి చేరుకుంది ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు జాతాకు జాతకు నాయకత్వం వహిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాలనర్సింహా, ఎంఎల్సి నెల్లికంటి సత్యం ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్దె శ్రీనివాస్ లను శాలువా పూలమాలలతో సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన లిసమావేశంలో ఎం ఎల్ సి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని మొట్టమొదటగా గర్జించిన పార్టీ సీపీఐ అన్నారు. బీజేపీ ఏ రోజు కూడా దేశం కోసం పోరాడలేదని, ఏ ఒక్క నాయకుడు కూడా ఒక్క రోజు జైలుకు వెళ్లలేదు కానీ, దేశభక్తి పేరుతో ఓట్లు అడుగుతారని విమర్శించారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి అవేమీ అమలు చేయలేదని దేశంలో ప్రజల మధ్య మత విదేశాలు భావోద్వేగాలు రెచ్చగొడుతూ వరుసగా అధికారం నిలబెట్టుకుంటుందని అన్నారు. దేశ సంపదను దాని అంబానీ కార్పొరేట్ పెట్టుబడిదారులకు దోచిపెడుతూ సంపన్నులు మరింత సంపన్నులు అవుతుంటే పేదలు మరింత పేదలుగా అవుతున్నారని రైతులు కార్మికులను పెట్టుబడిదారులకు కట్టు బానిసలుగా మార్చే చట్టాలు బిజెపి తెచ్చిందని వీటి రద్దు కొరకు సిపిఐ నిరంతరం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.దేశంలో నక్సలిజాన్ని అంతం చేయాలని దురాలోచనతో మావోయిస్టులను బూటక ఎన్ కౌంటర్ పేరుతో కాల్చి చంపుతూ నరహంతకులుగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. మావోయిస్టులను చంపుకుంటూ పోవడమంటే మానవ హననంల తప్ప మరొకటి కాదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు జంగిల్ రాజ్ పరిపాలనకు ఇది. పరాకాష్టని పేర్కొన్నారు. మారేడుమిల్లిలో జరిగిన హిడ్మా ఎన్ కౌంటర్ తో పాటు గతంలో మావోయిస్టులపై జరిగినవన్నీ ఫేక్ ఎన్ కౌంటరని ఆరోపించారు. బూటకపు ఎన్ కౌంటర్లతో మనుషులను చంపుకునే వ్యవస్థ ప్రపంచంలో ఎక్కడా లేదని, మావోయిస్టులు ఏదైనా నేరాలు చేసివుంటే వారిని అరెస్ట్ చేసి చట్టబద్ధంగా విచారణ జరిపించాలని, ఇలాంటి ఫేక్ ఎన్ కౌంటర్లు చేయడం విచారణకరమని బూటకపు ఎన్ కౌంటర్లపై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బాల నరసింహ మాట్లాడుతూ బ్రిటిష్ వారి నుండి దేశ విముక్తికి రాజీలేని పోరాటాలు చేస్తున్నందునే ఆనాడు పార్టీపై నిషేధం విధించారన్నారు. ఎన్ని నిర్బంధాలు చేసిన జైలులో పెట్టిన అలుపెరగకుండా కార్మిక విద్యార్థి యువజన, రైతు, మహిళా ప్రజాసంఘాల నిర్మించి వెట్టిచాకిరి విముక్తి కొరకు కార్మికులు కర్షకులను దోపిడీ నుండి విముక్తి చేయడానికి రాజీలేని పోరాటాలు సిపిఐ నిర్వహించిందని ఆయన అన్నారు. సిపిఐ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించి నేటికీ భారత గడ్డపై 100 ఏళ్ళు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో లక్షలాది మందితో జరిగే సిపిఐ ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని శ్రేణులకు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్రెడ్డి, లోడంగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, పబ్బు వీరస్వామి, కెఎస్.రెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బి.జగన్, గణేష్ నాయక్, జిల్లా యాదయ్య, గజ్జల లక్ష్మినర్సింహారెడ్డి, ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సయీద్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కంకయ్య, గిరిజన సమాఖ్య కార్యదర్శి దిరావత్ లింగనాయక్ మండల కార్యదర్శులు అంజనపల్లి రామలింగం, సహాయ కార్యదర్శి ధనవత్ శాంత, జిల్లా యాదగిరి, పోలేపల్లి ఉదయ్ కుమార్, పుల్లంల అబ్రహం, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వల్లపట్ల వెంకన్న, మహిళా సమాఖ్య నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు ఎర్రబోతు పద్మ, దాసర్ల దుర్గమ్మ, షమీమ్ లు పాల్గొన్నారు.

# నూతనంగా వచ్చిన తుర్కపల్లి తాసిల్దార్‌ని సన్మానించిన లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి తుర్కపల్లి మండల కేంద్రంలో నూతనంగా వచ్చినటువంటి ఎమ్మార్వో మేడం గారిని లంబాడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం చేయాలని, రైతులకు మొదటి ప్రాధాన్యం ఇచ్చి, మండలంలో ఇంకా అనేక భూ సమ స్యలను, భూ భారతిలో పెట్టిన అప్లికేషన్లను త్వరగా పరిశీలించి, అదేవిధంగా ఒడ్లు కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు అందుబాటులో ఉండాలని, పలు సమస్యలను సత్వర పరిష్క రించే విధంగా కృషి చేయాలని కోరారు. లంబాడి హక్కుల పోరాట సమితి యువజన మండల అధ్యక్షులు సుధాకర్ నాయక్, జిల్లా నాయకులు నరేందర్ నాయక్, రుస్తాపూర్ మాజీ ఎంపీటీసీ మోహన్‌బాబునాయక్ నవీన్‌నాయక్ మహేందర్‌నాయక్ కృష్ణానాయక్ చింటూనాయక్ పాల్గొన్నారు

# ఘనంగా వెనిగళ్ళ రవికుమార్ పుట్టినరోజు వేడుకలు..



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : మన చేతన ఫౌండేషన్ చైర్మన్ వెనిగళ్ళ రవికుమార్ పుట్టినరోజు సందర్భంగా సీనియర్ నాయకులు మువ్వా సత్యనారాయణ తో పాటు ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్, లీల ప్రసాద్ , మోహన్ ముదిరాజ్ , గంగాధర్ ,మియాపూర్ డివిజన్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సుప్రజ లు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. చేతన ఫౌండేషన్ చైర్మన్ వెనిగళ్ళ రవికుమార్ కి జన్మదిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ, అలాగే వారి జన్మదిన సందర్భంగా చేతన ఫౌండేషన్ సభ్యులు, అలాగే ప్రసాద్స్ ఫౌండేషన్ మెంబర్స్ అందరము కూడా గురువారం రోజు అనాధలైనటువంటి మరి ఫుట్‌పాత్‌ల మీద ఉండి, ఈ చలి గాలులకి విపరీతంగా ఇబ్బందులు పడుతున్నటువంటి వారందరినీ గుర్తించి కూకట్ పల్లి , జెఎన్టీయూ, నిజాంపేట్, మియాపూర్ మెట్రో స్టేషన్ నుంచి మియాపూర్ వరకు ఉన్నటువంటి వాళ్ళందరినీ గుర్తించి మరి ఎక్కడైతే అవసరం అయిన వాళ్లు ఉన్నారో, వాళ్ళందరికీ కూడా వెనిగళ్ళ రవికుమార్ పుట్టిన రోజు సందర్భంగా బ్లాంకెట్స్ వాళ్ళకి ఇవ్వడం జరిగినది. సుమారు 350 మందికి బ్లాంకెట్స్ ఇవ్వడం జరిగినది.ఎక్కడ అవసరం ఉందో అక్కడ ఖచ్చితంగా గుర్తించి, దాన్ని సేవా కార్యక్రమాలు ఆయన చాలా చేస్తా ఉన్నారు. మరి వెనిగళ్ళ రవికుమార్ కి ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు, సిరిసంపదలు కలగాలని చెప్పి, కలకాలం ఇలాంటి ఎంతో మందికి ఆయన అండగా నిలబడాలని చెప్పి, మరి ఆయన ఇక్కడ అమెరికాలో ఉన్నా మనం ఇక్కడ హైదరాబాద్‌లో ఒక మియాపూర్‌లో ఇలాంటి కార్యక్రమాలు చేసుకోవడానికి వారి సహాయ సహకారాలు ఎప్పుడూ గుర్తుంచుకుంటామని, మరి ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకొని ఆయన సుఖశాంతులతో ఉండాలని చెప్పి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ , ప్రసాద్ టీం సభ్యులు పాల్గొన్నారు.మియాపూర్ 108 డివిజన్ నుండి డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , ప్రసాద్ ఫౌండేషన్ సభ్యులు భాష, రవి, మూర్తి, ఎం ఆర్ కె చౌదరి, వినోద్ చౌదరి, శ్రీను, సుదులగుంట్ల ప్రసాద్ చౌదరి, శ్రీకాంత్, పెద్దబాబు, నరేష్ (నాని), మధు సుధన్ రెడ్డి, తులసి, బాలు, సింహాచలం, పవన్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, మధు, కామిశెట్టి శ్రీనివాసరావు, రాము లు శ్రీ వెనగళ్ళ రవికుమార్ కు పుట్టినరోజు సందర్భంగా ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి కి లేఖ రాసిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



నల్గొండ నవంబర్ 20 వార్త మిర్రర్ ప్రతినిధి

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు అండగా నిలవాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ ద్వారా కోరిన శాసన మండలి చైర్మన్. 2025-26 ఖరీఫ్ సేకరణలో నల్గొండ జిల్లాకు కనీసం ఒక లక్ష మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ కోటాను మంజూరు చేయాలని కోరిన గుత్తా సుఖేందర్ రెడ్డి గారు. దీని వలన %జవీ=% సజావుగా పంపిణీ చేయబడుతుందని ఆయన వివరించారు. తీవ్రమైన నిల్వ పరిమితులను పరిగణనలోకి తీసుకుని, ధాన్యాన్ని వేగంగా తరలింపును సులభతరం చేయడానికి నల్గొండ జిల్లాకు అదనపు రైల్వే వ్యాగన్లను కేటాయించాలని ఆయన కోరారు. తుఫాను సంబంధిత వరి నష్టం నుండి ఉత్పన్నమయ్యే అసాధారణ పరిస్థితుల దృష్ట్యా, సంబంధిత ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులను కొన్ని సడలింపులతో CMR బియ్యాన్ని తీసుకోవాలని ఆయన లేఖలో కోరారు. నిరంతర సేకరణ కార్యకలాపాలు, రైతులకు సకాలంలో చెల్లింపులు మరియు జిల్లాలో సరఫరా గొలుసు సజావుగా పనిచేయడానికి కేంద్ర ప్రభుత్వం సహాయం అవసరం అని పేర్కొన్నారు. తెలంగాణలో రైతుల సంక్షేమం కోసం కొనసాగుతున్న సేకరణ కార్యకలాపాల దృష్ట్యా ఈ విషయంలో వెంటనే స్పందించాలని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి లేఖ ద్వారా కోరారు.



## రోడ్డుకు అడ్డంగా పెట్టిన రేకులు, కంటైనర్ల తొలగింపు..

### - స్పందించిన అధికారులు, సిబ్బంది కి కృతజ్ఞతలు తెలిపిన కాలని వాసులు..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : మియాపూర్ డివిజన్ లోని మక్త మహబూబ్ పేట్ గ్రామం నుండి దీప్తి శ్రీ నగర్ కు వెళ్ళేదారిని ప్రభుత్వ పాఠశాల వద్ద ఓ వ్యక్తి రోడ్డును కబ్జా చేసేసి దారిమూసివేశాడని, ఆ మూసి వేసిన రోడ్డును తెరవాలనీ కోరుతూ మియాపూర్ డివిజన్ లోని పలు కాలని వాసులు గత కొన్ని రోజులుగా అన్ని శాఖల అధికారులను కోరుతూ వచ్చారు. రెండు మూడు సార్లు అధికారులు వచ్చి చూసి వెళ్ళారే తప్ప చర్యలు తీసుకోలేరు. సోమవారం రోజు శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు. జోనల్ కార్యాలయం ముందు ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. అధికారులు సమస్యను పరిష్కరించకుంటే ఇంకా ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎంత దూరమైన వెళ్తామని పేర్కొన్నారు. అన్ని విషయాలు పరిశీలించిన సర్కిల్ అధికారులు బుధవారం రోజు టౌన్ ప్లానింగ్ అధికారీ రోహన్ జేసీబీతో రోడ్డుకు అడ్డంగా పెట్టిన రేకులను తొలగించాడు. కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు....ఇన్నాళ్ళకు అధికారులు స్పందించి రోడ్డు కు అడ్డుగా పెట్టిన రేకులను, కంటైనర్ లను తొలిగించడం పట్ల పలు కాలని వాసులు జి హెచ్ ఎం సి అధికారులకు, సిబ్బంది కి కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులు రహదారులపై ధాన్యాన్ని ఆరబెట్టి ప్రమాదాలకు కారకులు కావొద్దు

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపియస్



నల్గొండ నవంబర్ 20 వార్త మిర్రర్ ప్రతినిధి : జిల్లాలో రైతులు ధాన్యాన్ని రోడ్లపై ఆరపోయడం వల్ల వాహనదారులకు ప్రయాణికులకు ఇబ్బందులు కలిగి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, రైతులు ఎవరు కూడా ధాన్యాన్ని రహదారుల పైన ఆరబోసి ప్రమాదాలకు కారకులు కాకూడదని జిల్లా యస్పి ఒక ప్రకటనలో తెలిపారు.రోడ్లపై ప్రయాణించే వాహనాదారులు ధాన్యం రాసులను గమనించక ప్రమాదాలకు దారితీస్తున్నాయని వివరించారు. ప్రత్యేకంగా రాత్రి సమయంలో రోడ్లపై ధాన్యాన్ని ఉంచి, రాళ్లు పెట్టడం,నల్ల కవర్ కప్పడం వల్ల ధాన్యం కుప్పలు కనబడక, వాహనాలు ఢీకొని ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇటువంటి ఘటనలు మానవ ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయని ఇలాంటి ఘటనలు అనేకం జరుగుతున్నాయని అన్నారు.రైతులు ధాన్యాన్ని రోడ్లపై ఎండబెట్టే సమయాల్లో రహదారుల పై కాకుండా ఇతర సముచిత ప్రదేశాలను ఆరబెట్టుకుంటూ ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు.





## నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ ఎన్ఈపి-2020పై తార్నాక ఐఐసిటిలో జాతీయ సదస్సు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 20: అఖిల భారతీయ శైక్షిక్ మహాసంఘ్, వాయిస్ ఆఫ్ హైదరాబాద్అకడమీషియన్స్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి తార్నాకలోని ఐఐసిటీ ఆడిటోరియంలో జాతీయ విద్యా విధానం(ఎన్ఈపి)-2020పై ఇంప్లిమెంట్ -మెజర్-ఇంప్రూవ్ అనే అంశంపై జాతీయ సదస్సు జరిగింది. దీనికి యూజిసి చైర్పర్సన్ ఎం. జగదీష్ కుమార్ ముఖ్యతిధిగా హాజరై కీలకోపన్యాసం చేశారు. ఎన్ఈపి ఉద్దేశాలు, ప్రాధాన్యతలను ఏవిధంగా ఆచరణలోకి తీసుకెళ్లాలి అనే అంశాలపై ప్రసంగించారు. భవిష్యత్ కార్యాచరణకు మర్గనిర్దేశం చేశారు. దీని అమలులో కళాశాల స్థాయి, విశ్వవిద్యాలయాల స్థాయి అధ్యాపకుల పాత్ర ఎంతో కీలకం అన్నారు. తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొ..వి. బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎన్ఈపీ ప్రాధాన్యతను తెలుసుకుని ఆచరణలో పెట్టినప్పుడే వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకుంటామనీ స్పష్టం చేశారు. ఏబిఆర్ఎస్ఎం నేషనల్ జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుంత లక్ష్మణ్ మాట్లాడుతూ ఎన్ఈపీ-2020ని విశ్లేషిస్తూ వికసిత్ భారత్ దిశగా ముందుకు వెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వాయిస్ ఆఫ్ హైదరాబాద్ అకడమీషియన్స్ కన్వీనర్ డా. కృష్ణారెడ్డి, ప్రొ. యాదయ్య, ప్రొ. కిషన్, ప్రొ. కవితా దేవి, పరిశోధక విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 24న బిజెపి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల వద్ద చేపట్టే శాంతియుత ధర్నాను జయప్రదం చేయండి

### బి.సి కుల సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్, బీసీ సంఘాల నాయకులు శివ ముదిరాజ్..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : ఈ నెల 24 తేదీన ఉద్యమ నాయకులు రాజా రామ్ యాదవ్ ఆధ్వర్యంలో సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ బీసీ విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే శాంతియుత ధర్నాకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. బీసీ జనసభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం సెంట్రల్ యూనివర్సిటీ వద్ద శాంతియుత (గాంధీగిరి) ధర్నాకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బి.సి కుల సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్, బీసీ సంఘాల నాయకులు శివ ముదిరాజ్, బిఆర్ ఎస్వీ అధ్యక్షుడు బోవేని యుగేందర్, హెచ్ సీయూ జనరల్ సెక్రెటరీ పుత్తడి సందీప్, ఓయూ బీసీ విద్యార్థి సంఘాల జేఏసీ సంపూర్ణ మద్దతు తెలిపారు. వారు మాట్లాడుతూ రాజ్యాంగ సవరణ చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్, బిజెపిలదే అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని అలా కాదని పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలు నిర్వహిస్తే రాష్ట్రం అగ్నిగుండమే మార్చుతామని అన్నారు. బిసిలను వెంటేసుకుని పల్లకి మోసే బోయలుగా చూస్తున్నారు తప్పా వారికి రాజ్యాంగ బద్ధంగా వారికి దక్కే హక్కులను హరిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి కుల సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్, బిసి పెడరేషన్ అధ్యక్షుడు ఆర్కే




సాయన్న, బిసి కుల సంఘాల ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి బండి రామకృష్ణ గౌడ్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని అన్ని యూనివర్సిటీల విద్యార్థి సంఘాల నాయకులు తమ వంతు మద్దతు తెలిపాలని కోరారు. పెద్ద ఎత్తున తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలన్నారు.

## శిల్పారామంలో సందడిగా సాగుతున్న గాంధీ శిల్ప బజార్" హస్తకళల ఉత్సవ్

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ లో నీ శిల్పారామం లో ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ మరియు డెవలప్మెంట్ అఫ్ కమీషనర్ హ్యాండీక్రాఫ్ట్స్, మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్ , గవర్నమెంట్ అఫ్ ఇండియా వారి సంయుక్త నిర్వహణ లో నిర్వహిస్తున్న "గాంధీ శిల్ప బజార్" హస్తకళల ఉత్సవ్ మహిళలనుండి అనూహ్య స్పందన వస్తుంది. ఎంబ్రాయిడరీ డ్రెస్ మెటీరియల్స్, అద్దకం చీరలు. మెటల్ క్రాఫ్ట్, బ్రాస్ మెటల్, చికెంకారి వర్క్ డ్రెస్ మెటీరియల్స్, మొదలైనవి ఎన్నో సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి. గురువారం తెలంగాణ రాష్ట్ర హై కోర్ట్ జడ్జి జస్టిస్ శ్రీ ఈవి వేణుగోపాల్ మరియు వారి సతీమణి డాక్టర్ ఈ వి శ్రీదేవి శిల్పారామం కి విచ్చేసి గాంధీ శిల్ప బజార్ లో ఏర్పాటు చేసిన హస్తకళా ఉత్పత్తులను చూసి వారిని అడిగి తెలుసుకున్నారు, కొనుగోలు చేసారు. హస్తకళాకారులను ప్రోత్సహించడానికి ఏర్పాటు చేసిన అధికారులను అభినందిచారు. ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ డైరెక్టర్ జనరల్ శ్రీ శ్రీనివాసరఘు సహకరించారు, సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా డాక్టర్ మద్దాలి ఉష గాయత్రీ గారి శిష్య బృందం ఝుమ్ ఝుమ్, నమశ్శివాయతే, శృంగారలహరి, శివ పంచాక్షరీ, చంద్రశేఖరాష్టకం, కాలభైరవాష్టకం, మీనాక్షి పంచరత్న, జయ జయ వైష్ణవి దుర్గే, లింగాష్టకం అంశాలను కుమారి నీరజ, శ్రీమతి లక్ష్మి శ్రీ, అర్చన, వైష్ణవి, ఉజ్వల, లక్ష్మి వాత్సల్య, దీపికా లు ప్రదర్శించి మెప్పించారు.



# ఎర్త్ సమ్మిట్ భారతదేశ గ్రామీణ ఆవిష్కరణ కార్యక్రమం

### పాల్గొన్న డిప్యూటీ సీఎం, మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు







శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : నగరం లోని హైటెక్స్ లో గురువారం రోజు న్యూఢిల్లీ అంతటా విస్తరించి ఉన్న ఎర్త్ సుమీట్ 2025-26, నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్, ఇంటర్నెట్ అండ్ మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (జమాయి) సంయుక్తంగా నిర్వహించిన జాతీయ చొరవ. గ్రామీణ ఆవిష్కరణ, వాతావరణ స్థితిస్థాపకత మరియు సాంకేతికత ఆధారిత అభివృద్ధిని వేగవంతం చేయడానికి ఉద్దేశించబడిన హైదరాబాద్ సమ్మిట్ "గ్లోబల్ చేంజ్ కోసం గ్రామీణ ఆవిష్కరణలను సాధికారపరచడం" అనే థీమ్లో ఉంది .గ్రామీణ విప్లవాన్ని నడిపించడానికి విధానం, మూలధనం, సాంకేతికత , సమాజాన్ని సమిష్టిగా ఏకీకృతం చేసే ఎనిమిది స్తంభాలపై ఎర్త్ సమ్మిట్ నిర్మించబడింది. ఈ స్తంభాలు గ్రామీణ ఆవిష్కరణలను పెంపొందించడం, ప్రాంతీయ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం, పెట్టుబడులను వేగవంతం చేయడం, పరిశోధన మరియు నైపుణ్యాలను అభివృద్ధి చేయడం మరియు దైహిక విధానం , పర్యావరణ వ్యవస్థ అభివృద్ధిని ప్రోత్సహించడంపై దృష్టి పెడతాయి. కలిసి, వారు గ్రామీణ పరివర్తనకు కేంద్రంగా స్థానిక సంస్కృతి , గుర్తింపును జరుపుకుంటూ సమగ్ర వృద్ధిని నిర్ధారిస్తారు.విధాన నిర్ణేతలు, ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులు, పెట్టుబడిదారులు మరియు అట్టడుగు స్థాయి మార్పు తయారీదారులను ఒకచోట చేర్చి, సమ్మిట్ భారతదేశ భవిష్యత్తును తిరిగి ఊహించుకోవడానికి ఒక వేదికగా పనిచేస్తుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ. ఈ శిఖరాగ్ర సమావేశం యొక్క మూడు కీలక సంచికలు ఈ క్రింది ప్రాంతాలలో జరుగుతాయి:హైదరాబాద్: నవంబర్ 20-21, 2025హైదరాబాద్ ఎడిషన్ ఒక్కటే 2,000ం మంది హాజరైనవారు, 80ం మంది స్పీకర్లు మరియు ప్యానలిస్టులు, 50ం మంది ప్రదర్శనకారులు, 25ం సెషన్లు, 15 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల నుండి పాల్గొనడం , 1 ఫ్లాగ్షిప్ హ్యాకథాన్ను నిర్వహిస్తుంది.మొత్తంమీద, ఎర్త్ సమ్మిట్ 2025-26 గ్రామీణ ఆవిష్కరణలకు భారత దేశంలోని అతిపెద్ద వేదికలలో ఒకటిగా ఉండనుంది, 10,000 మందికి పైగా ప్రతినిధులు, 500 మందికి పైగా స్పీకర్లు మరియు వివిధ రంగాల నుండి 250ం ప్రదర్శనకారులను ఒకచోట చేర్చనుంది. బహుళ-నగర సమావేశ సిరీస్లో రెండు హ్యాకథాన్లతో పాటు 30ం వర్క్షాప్లు, మాస్టర్క్లాస్లు కూడా ఉంటాయి.హైదరాబాద్ ఎర్త్ సమ్మిట్ అనుభవంహైదరాబాద్ ఎర్త్ సమ్మిట్ ఎర్త్ సమ్మిట్ అర్థవంతమైన సంభాషణ, సహకారం మరియు స్థాయిని ప్రేరేపించడానికి రూపొందించబడింది. హాజరైనవారు వీటిని ఆశించవచ్చు:1 సీనియర్ ప్రభుత్వ అధికారులు, నియంత్రణ సంస్థలు, ప్రపంచ నిపుణులు, పరిశ్రమ నాయకుల నేతృత్వంలో సంభాషణలు. హైదరాబాద్ ఎడిషన్ టెక్నాలజీ, రూరల్టెక్ మరియుఅగ్రిటెక్ డిజిటల్ మౌలిక సదుపాయాలు, రైతు నేతృత్వంలోని ఆవిష్కరణలు, మహిళా వ్యవస్థాపకత , భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ఆర్థిక వ్యవస్థలపై విస్తృత చర్చను సృష్టించడంతో పాటు.ఈ సెషన్లలో ఈ క్రింది ట్రాక్లు ఉంటాయి: ఆర్థిక చేరిక %ఒ% గ్రామీణ క్రెడిట్, పునరుత్పాదక శక్తికి ప్రాప్యత, వృత్తాకార ఆర్థిక వ్యవస్థ, గ్రామీణ మౌలిక సదుపాయాలు %ఒ% కనెక్టివిటీ మరియు గ్రీన్ ఫైనాన్స్ క్లైమేట్ ఇన్నోవేషన్.1 గ్రామీణ పరివర్తనను పునర్నిర్వచించే ఆవిష్కరణలు మరియు భాగస్వామ్యాలను ప్రదర్శించే విస్తారమైన ఎక్స్పో జోన్ కూడా సమ్మిట్లో ఉంటుంది.ఇంపాక్ట్ సెషన్లు, ఫైర్సైడ్ చాట్లు, మాస్టర్క్లాసేలు అధిక-వృద్ధి రంగాలలోకి ప్రవేశిస్తాయి: వ్యవసాయ-సాంకేతిక అవకాశాలు మరియు గ్రామీణ క్రెడిట్, టెక్-ఆధారిత గ్రామీణ ఉత్పాదకత (ఎ 1, డ్రోన్లు, డేటా), గ్రామీణ భారతదేశంలో డిజిటల్ మరియు పారిశ్రామిక వృద్ధికి ఆవిష్కరణ కారిడార్ల వరకుఉత్పత్తి ప్రదర్శనలు మరియు పెట్టుబడి-పిచ్ రౌండ్లు, క్లైమేట్-రెసిలియెంట్ వ్యవసాయంలో ఉద్భవిస్తున్న పరిష్కారాలను, వ్యవసాయం కోసం డిజిటల్ పబ్లిక్ మౌలిక సదుపాయాలను, గ్రామీణ స్టార్టప్లు మరియు మార్కెట్ యాక్సెస్ను హైలైట్ చేయడంతో పాటు, స్కేలింగ్ ఆవిష్కరణ కోసం నిధుల పిచ్లు. ఆలోచనలను ప్రదర్శించడానికి, పెట్టుబడిదారులతో నెట్వర్క్ చేయడానికి మరియు గ్రామీణ-సాంకేతిక వెంచర్లను వేగవంతం చేయడానికి అంతరాయం కలిగించే ఆలోచనాపరుల కోసం హ్యాకథాన్ స్టార్టప్-కనెక్ట్ విభాగం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో షాజీ కెవి చైర్మెన్ నాబార్డ్, గోవర్ధన్ రావత్ నాబార్డ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్, అజయ్ కుమార్ సూద్ నాబార్డ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ ల సమక్షంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాబార్డ్ కి అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.

# ఆపద సమయాలలో అపన్న హస్తం అందిస్తున్న. అన్నం మల్లేష్

### నిరుపేద కుటుంబాలకు ఆసరాగా
### ఆపదలో నేనున్నానంటూ చేయూత
### మంచి మనసున్న నాయకుడు. అన్నం మల్లేష్

సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 20( వార్త మిర్రర్ నారాయణపురం నారాయణపురం మండలంలోని మండలంలోనిరాజన్న బావి గ్రామ ప్రజలు వర్షాల కారణంగా గ్రామాలలో రోడ్లన్నీ గుంతలమయంగా గత కొంతకాలంగా గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు పరిస్థితి తెలిసి గ్రామ ప్రజలు దారిన పోవాలంటే ఎన్నో ఇబ్బందులు గురవుతున్నారు. ఇంకా వాహనదారులైతే చెప్పతరమే లేదు సమస్య తీవ్రతని తెలుసుకున్న అన్నం మల్లేష్ వెంటనే స్పందించిన అయన సుమారు లక్ష రూపాయలు తన సొంత నిధులతో మరమ్మతులు చేయించారు. అంతే కాకుండా గతంలో అనేక కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కొరకు స్తోమత లేని పేదవారికి తన వంతుగా సహాయం అందించి చేయూతనిచ్చాడు అంతేకాకుండా తను చదువుకున్న పాఠశాలకు సీసీ కెమెరాలు అందజేశారు అలాగే విద్యార్థులకు నోట్ బుక్కులు బూట్లు పంపిణీ చేశారు. ఇలా అనేక కార్యక్రమాలు చేస్తూ పేదోడి కడుపు నింపుట కోసం తన వంతు సహాయం అందించడమే తనకు సంతృప్తినిస్తుందని నా వంతుగా ప్రతి పేదవారికి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో పచ్చిపాల ఐలయ్య



యాదవ్ గ్రామ శాఖ అధ్యక్షుడు,చిల్లర శంకరయ్య యాదవ్,బద్దుల అంజయ్య యాదవ్,బద్దుల పరుశురాం యాదవ్,గంట మల్లేష్ యాదవ్,పచ్చిపాల స్వామి యాదవ్,గుత్త గోపాల్ యాదవ్,చిరగోని యాదగిరి యాదవ్,చిల్లర అంజయ్య, పచ్చిపాల కిష్టయ్య,గంట రమేష్, బద్దుల కొమురయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రోగులకు ప్రభుత్వ డాక్టర్లు మెరుగైన వైద్య సేవలందించాలి

### నల్లగొండ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్

మిర్యాలగూడ నవంబర్ 20:-(:: వార్త మిర్రర్) ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు వైద్యులు సమయ పాలన పాటిస్తూ వైద్య సేవలను అందించాలని నల్లగొండ జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు. గురువారం నల్లగొండజిల్లా వేములపల్లి మండలం పాములపహాడ్ గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రం పరిసరాలను పరిశీలించిరికార్డులు, రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఒపీ విభాగం, ల్యాబ్, పేషెంట్ వార్డులు, ప్రసూతి గదిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ శీతాకాలంలో విపరీత చలి కారణంగా వ్యాపించేసీజనల్ వ్యాధులు, అంటు వ్యాధులు, అసంక్రమిత వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యధికారికి, క్షేత్ర స్థాయి సిబ్బందికి ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా సామాజిక వ్యక్తిగత పరిశుభ్రత అంటువ్యాధుల నిర్మూలన తదితర అంశాలపై ప్రభుత్వ పాఠశాలలలో నిర్వహించాల్సిన కార్యక్రమాల ప్రాముఖ్యతను వైద్య ఆరోగ్య సిబ్బందికి తెలిపారూ. పాములపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంవైద్యధికారి డాక్టర్లు ఎ.సత్యనారాయణ, సంజయ్, స్టాఫ్ నర్స్ రాములమ్మ, ల్యాబ్ టెక్నీషియన్, లక్ష్మినారాయణ,ఫార్మసిస్ట్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## హైదరాబాద్ విశ్వవిద్యాలయ పరిశోధనలకు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చినం డా,రావుల కృష్ణయ్య

### సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ రావుల కృష్ణ కుం -చెన్నూరి నర్సింగరావు ప్రశంస.

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫైసర్ డాక్టర్ రావుల కృష్ణయ్య అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కించుకున్నారు. హెచ్ సి యు లో విద్య విభాగానికి చెందిన అధ్యాపకులు కృష్ణయ్య పరిశోధన పత్రం జర్మనీలోని మనోహర్ సిటీలో ఈ నెల 19 నుంచి 21 వరకు నిర్వహించే అంతర్జాతీయ సదస్సుకు ఎంపికయింది. ఈ సందర్భంగా సదస్సు నిర్వాహకులు పరిశోధన నాణ్యతను గుర్తిస్తూ కృష్ణయ్యకు 600 యురోలు గ్రాంట్ గా మంజూరు. వర్సిటీ రీసెర్చ్ స్కాలర్ సాక్షితో సంయుక్తంగా కృష్ణయ్య ఉన్నత విద్యలో కథన పద్ధతుల ద్వారా సుస్థిరతను పెంపొందించడంపై పరిశోధన పత్రం రూపొందించారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ను ప్రశంసలు పొందింది. సృజనాత్మక బోధన విధానాలు. సంస్కృతిక ఆధారిత విద్యపై హెచ్ సి యు అందిస్తున్న ప్రోత్సాహానికి ఈ ఎంపిక మరొక గుర్తింపుగా నిలిచింది. సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం మూసి ఒడ్డు సింగారం గ్రామానికి చెందిన డాక్టర్ రావుల కృష్ణయ్యకు అంతర్జాతీయ గుర్తింపు రావడం పై వారి గురువు చెన్నూరు నర్సింగరావు హర్షం వ్యక్తం చేశారు, శిష్యుడు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడం ఈ గురువు కైనా ఆనందం వేస్తుందని తెలిపారు. కృష్ణయ్య పశువుల కాపరిగా, సెక్యూరిటీ గాటుగా, విద్య వాలంటరీగా పని చేస్తూనే డిగ్రీ, పీజీ పూర్తి చేసి పీజీ పూర్తిహైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ స్థాయికి ఎదిగారు కృష్ణయ్య




## అంగన్వాడి ఆధ్వర్యంలో శిశువిక్రయాలపై అవగాహన సదస్సు

నేరేడు గోమ్ము నవంబర్ 20 వార్త మిర్రర్ నేరేడు గోమ్ము మండలంలోని పెద్దమునిగల్ సెక్టార్ పరిధిలోని పేర్వాల గ్రామంలో అంగన్వాడీ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో, శిశు విక్రయాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పెద్ద మునిగల్ సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ శోభ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ శిశువిక్రయాలు చట్టవిరుద్ధామని శిశువిక్రయాలు జరిపితే తీవ్రమైన నేరంగా పరిగణించి కఠిన చర్యలు తప్పవని ఆమె తెలిపారు. గ్రామాలలో తండాలలో ఇలాంటివి పునరావృతం కాకుండా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని ఈ అవగాహన సదస్సుల ద్వారా ప్రజలు తల్లిదండ్రులు శిశువిక్రయాలను పూర్తిగా మానుకోవాలని ఆమె తెలిపారు. ఎవరైనా ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే 1098 లేదా 100కు సమాచారం అందించాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు అభివృద్ధి ధ్యేయం

### మునుగోడు సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 20 : చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో దివిస్ కంపెనీ సహకారంతో ప్రజల అవసరాల కోసం త్రాగునీరు రెండు వాటర్ ఫిల్టర్లు ఏర్పాటు చేశారు. 20 లీటర్ల వాటర్ క్యాన్ రెండు రూపాయలు ఉండేది ఈ మధ్యకాలంలో ప్రజలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా 20 లీటర్ల వాటర్ క్యాన్ ఐదు రూపాయలు పెంచారు. ఈ విషయాన్ని గ్రామ ప్రజలు నేలపట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాలమాకుల నరసింహ కు విన్నవించుకున్నారు. తాను వెంటనే స్పందించి ఈ విషయాన్ని మునుగోడు సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ దృష్టికి పాలమకుల నరసింహ తీసుకెళ్లారు. పబ్బు రాజు గౌడ్ స్పందిస్తూ చౌటుప్పల్ ఎంపీడీవో సందీప్ కుమార్ కు తో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరించాలని తెలిపారు. 20 లీటర్ల వాటర్ క్యాన్ రెండు రూపాయలు చేశారు. ఇట్టి విషయాన్ని గ్రామ ప్రజలు గమనించి సంతోషం వ్యక్తం చేస్తూ పాలమాకుల నరసింహ కు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. మీకు ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకు వస్తే నా వంతు సహకారం ఉంటుందని ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యుడు భావండ్లపల్లి రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్, మాజీ వార్డ్ నెంబర్ పాలమాకుల వెంకటేష్ , చిన్నం శివ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం చేయకపోతే ఉద్యమమే

**తెలంగాణ వచ్చినా.. ప్రభుత్వాలు మారినా..**

**రాతమారని జర్నలిస్టుల బతుకులు**

**జర్నలిస్టులు తెలంగాణ పోరాటం చేయలేదా..**

**అక్రిడియేషన్ కార్డులకు ఎందుకు ఇంత జాప్యం ఎందుకు..**

**రాజీలేని పోరాటాల ద్వారానే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం**

**చలో జర్నలిస్టుల రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆందోళన కార్యక్రమం**

**జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి కి వినతి పత్రం సమర్పణ**




వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 19 : తెలంగాణ కోసం ఓవైపు అక్షర పోరాటం చేశాం.. మరోవైపు ఉద్యమంలో పాలుపంచుకున్నాం.. తెలంగాణ వచ్చింది.. ప్రభుత్వాలు మారాయి.. కానీ జర్నలిస్టుల మా రాత మాత్రం మారలేదు.. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా జర్నలిస్టుల బతుకులు తెల్లారుతున్నాయి.. ఇంకా ఎంతకాలం వేడుక చూస్తారు.. అంటూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా కమిటీ ప్రభుత్వం పైనా, అధికారుల పైనా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జర్నలిస్టులకు అక్రిడియేషన్ కార్డులు, విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ కోరుతూ బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ను ముట్టడించారు. అధ్యక్షుడు శేరిబాయి గణేష్ కార్యదర్శి మైల సైదులు మాట్లా డుతూ రెండేళ్లు దాటిన ఇప్పటిదాకా జర్నలిస్టులకు కొత్త అక్రిడియేషన్ కార్డులు ఇవ్వకుండా స్టిక్కర్లతో కాలక్షేపం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. దీనివల్ల జర్నలిస్టు వృత్తి నుంచి తొలగించబడినవ్యక్తులు కార్డులు ఉపయోగించుకుంటుండగా, కొత్త జర్నలిస్టులకు ఇప్పటివరకు కార్డులు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఐఏఎస్ అధికారులు, డి పి ఆర్ ఓలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇన్నేళ్లుగా అక్రిడియేషన్ కార్డులు ఇచ్చే విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. పాఠశాలల్లో ఫీజు రాయితీ విషయంలోనూ డీఈవో లేఖలు ఇచ్చిన ప్రైవేటు విద్యాసంస్థలు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్నేళ్లుగా రంగంలో ఉంటూ నాయకులకు సేవ చేస్తూ జర్నలిస్టులు సాధించింది ఏమీలేదని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్లస్థలాలు ఇస్తామన్న ఆశలు కూడా నీరుగారిపోయాయని పేర్కొన్నారు. సమాజంలో అందరి బాగోగులను పట్టించుకుంటాం.. కానీ మన బాగోగులు ఎవరూ పట్టించుకోరు. జర్నలిస్టులకు వెంటనే కొత్త అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్.. కాంగ్రెస్ దొందు దొందే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే విషయంలో గత పది ఏళ్లలో బీఆర్ఎస్ పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించిందని జర్నలిస్టు కేపీ అన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రెండేళ్లకు దగ్గర పడుతున్న ఇప్పటివరకు జర్నలిస్టుల సమస్య ల గురించి ప్రస్తావన లేదని అన్నారు. జర్నలిస్టుల విషయంలో రెండు ప్రభుత్వాలు దొందు దొందే అన్నట్టు వ్యవహరించడం దారుణం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవచేసి జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. స్థానికంగా ఎమ్మెల్యేలు కూడా జర్నలిస్టుల అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. జర్నలిస్టుల సమస్యలు తీర్చకపోతే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ముందుకు తీసుకు వెళ్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి తరలివచ్చిన జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు..

## ఉస్మానియా విశ్వ విద్యాలయం, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మధ్య కీలక ఒప్పందం

### కార్పొరేట్ సామాజిక భాద్యత కింద పీహెచ్‌డీ పరిశోధక విద్యార్థులకు ఉపకార వేతనాలు మంజూరు




సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 20...ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిశోధక విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించేందుకు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్సీసీఎల్) ముందుకొచ్చింది. కార్పొరేట్ సామాజిక భాధ్యత కింద స్కాలర్ షిప్పులు ఇచ్చేందుకు ఓయూ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఎస్సీసీఎల్ సీఎస్ఆర్ కింద ఆర్థిక సంవత్సరం 2025-2026 కోసం ఈ స్కాలర్‌షిప్ కార్యక్రమం ఆమోదించబడింది. విశ్వవిద్యాలయ పరిశోధనా రంగానికి మద్దతుగా ఈ కార్యక్రమానికి కోటి రూపాయలు మంజూరు చేశారు. ఈ ఒప్పంద పత్రాలపై ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ మొలుగరం సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య నరేష్ రెడ్డి సంతకం చేశారు. విద్యాపరమైన శ్రేష్ఠత, పరిశోధన మద్దతు కోసం కార్పొరేట్ భాగస్వామ్యాలను పెంచడంలో విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతను ఈ ఒప్పందం సూచిస్తుంది. ఉన్నత విద్యను ప్రోత్సహించడం, సమాజానికి ప్రయోజనం చేకూర్చే కీలక పరిశోధనలకు మద్దతు ఇవ్వడానికి ఓయూ, ఎస్సీసీఎల్ పంచుకుంటున్న ఉమ్మడి నిబద్ధతను ఈ సహకార ప్రయత్నం నొక్కి చెబుతుంది. ఈ కార్యక్రమం లో సింగరేణి కాలారీస్ కంపెనీ లిమిటెడ్ అధికారులతో పాటు ప్రొఫెసర్ జితేంద్ర నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మన ఊరు-మనబడి మంజూరైన స్కూళ్ల పనులు ప్రారంభించాలి

### ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగ వెంకటేష్



దేవరకొండ నవంబర్ 20 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణ కేంద్రంలోని పలు ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వం కార్యక్రమం నిర్వహించి ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మన ఊరు మనబడి ప్రణాళిక కింద మంజూరైన పనులు సగం చేసి సగం ఆపేసిన పరిస్థితి కనపడుతున్నాయి బిస్మెంటు వరకు పూర్తయినటువంటి పరిస్థితి కనిపిస్తుంది, కానీ ఇంక నిర్మాణ పనులు వేగవంతలం చేయడంలో అధికారులు ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నది కాబట్టి తక్షణమే దీన్ని సవరించుకొని విద్యార్థులకు చదువులు ఇరికిరుకు గదుల సమస్య పరిష్కారం చేయాలని అన్నారు. సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని పేద,మధ్య తరగతి కుటుంబాల ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు టాయిలెట్స్,మరుగుదొడ్లు తరగతి గదులలో ఫ్యాన్స్ లైట్స్ త్రాగునీరు వంట గదులు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారని అన్నారు. రాష్ట్రంలో విద్య రంగ సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వ విద్య రంగాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని అదేవిధంగా ప్రభుత్వ బడులలో పేద మధ్య తరగతి విద్యార్థులను చేర్పించాలని ప్రచారాలు ఆర్భాటాలతో చేస్తున్నారు తప్ప ఆచరణలో ముందుకు సాగడం లేదని ఉన్నారు. పూర్తిస్థాయిలో మండల విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ లేక విద్యావ్యవస్థ కుంగుబాటు అవుతుందని ఇప్పటికైనా రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ విద్యారంగా సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలవాలని అన్నారు. లేదంటే రాబేయే రోజులలో రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు గుండాల మల్లేష్,గోనుగుంట్ల రాజేష్,నేతళ్ళ జైరాం, అభి, అరుణ్, ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో కెల్లా అన్ని జ్యోతిర్లింగాలు ఒకే దగ్గర దర్శించుకోవడం ఆ పూర్వజన్మ సుకృతం

**అమ్మానాన్న అనాథ ఆశ్రమాన్ని సందర్శించిన సినీ నటుడు రాజేంద్రప్రసాద్**


**ఆశ్రమంలోని పుణ్యలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రాజేంద్రప్రసాద్**

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 20 చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రం లో అమ్మ నాన్న ఆనాథుల ఆశ్రమాన్ని ప్రముఖ సినీనటుడు నట కిరీటి రాజేంద్ర ప్రసాద్ సందర్శించాడు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆశ్రమ నిర్వాహకులు గట్టు శంకర్ గురూజీ రాజేంద్రప్రసాద్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ ఆశ్రమంలోని శ్రీ పుణ్యాలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించాడు. అనంతరం పాత్రికేయులతో వారు మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడ కూడా ఒకే దేవాలయంలో అన్ని జ్యోతిర్లింగాలను ప్రతిష్టింప చేయలేదు చౌటుప్పల్ లోని శ్రీ పుణ్యలింగేశ్వర దేవాలయంలో దేశంలో కెల్లా అన్ని జ్యోతిర్లింగాలు ఒకే దగ్గర దర్శించు కోవడం ఆ పూర్వజన్మ సుకృతం అన్నారు. నా అభిమానులకు విజ్ఞప్తి చేస్తున్నానని మీరు ఇక్కడ శ్రీ పుణలింగేశ్వర స్వామినీ దర్శించుకొని స్వామివారి కృపను పొంది అనంతరం ఇక్కడ ఉన్న సుమారు 600 మంది అనాదులకు తోచినంత విరాళాలు అందజేసివారికి సహకరించాలని అభిమానులకు తెలిపారు.



## ఆ విషయంలో భారత్‌కు అమెరికా, చైనానే పోటీ..! మిగతా దేశాలన్నీ జూజూబీ.

భారత్ తన సెమీకండక్టర్ పరిశ్రమను వేగంగా విస్తరిస్తోంది. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకారం 10 బిలియన్ల ప్రోత్సాహంతో భారత్ 2031-32 నాటికి ప్రపంచ చిప్ తయారీలో అమెరికా, చైనాతో పోటీ పడాలని లక్ష్యంగా పెట్టుకుంది. మైక్రాన్, టాటా గ్రూప్ వంటి సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయి.ఆ విషయంలో భారత్‌కు అమెరికా, చైనానే పోటీ..! మిగతా దేశాలన్నీ జూజూబీ..!భారత్ తన చిప్ తయారీ పరిశ్రమను వేగంగా విస్తరిస్తోంది. ముఖ్యంగా సెమీకండక్టర్ పరిశ్రమను మరింత ప్రోత్సహిస్తోంది. భారత్ తన దేశీయ సెమీకండక్టర్ పరిశ్రమ రాబోయే దశాబ్దంలో అమెరికా, చైనాతో సహా ప్రపంచ చిప్ తయారీ శక్తులతో పోటీ పడుతుందని ఆశిస్తున్నట్లు కేంద్ర సమాచార సాంకేతిక మంత్రి అశ్విని వైష్ణవ్ గురువారం అన్నారు. ఇందుకోసం 10 బిలియన్ డాలర్ల ప్రోత్సాహకం ఇస్తున్నట్లు వెల్లడించారు. సింగపూర్‌లో జరిగిన బ్లూమ్‌బెర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్‌లో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. బ్లూప్రింట్ నుండి అమలుకు మార్పు ఊహించిన దానికంటే చాలా వేగంగా జరిగిందని అన్నారు. సెమీకండక్టర్ల విషయంలో 2031-2032 నాటికి ఈ దేశాలలో చాలా వరకు ప్రస్తుత పరిస్థితికి మనం సమానంగా ఉంటామని అన్నారు.దాదాపు మూడు సంవత్సరాలుగా అమలులో ఉన్న భారతదేశ సెమీకండక్టర్ వ్యూహం ఇప్పటికే గణనీయమైన ప్రపంచ, దేశీయ పెట్టుబడులను ఆకర్షించడం ప్రారంభించింది. కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. ఉదాహరణకు మేం మా సెమీకండక్టర్ ప్రయాణాన్ని కేవలం మూడు సంవత్సరాల క్రితమే ప్రారంభించాం. నేడు మనకు సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థ ఉంది. మైక్రాన్ టెక్నాలజీ గుజరాత్‌లో టెస్టింగ్, ప్యాకేజింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం ప్రారంభించింది, అయితే



దేశీయ సిలికాన్ తయారీని ఆన్‌లైన్‌లోకి తీసుకురావడానికి సిద్ధమవుతున్న కంపెనీలలో టాటా గ్రూప్ కూడా ఉందని అన్నారు.ప్రపంచ చిప్ రంగంలో.. తైవాన్, దక్షిణ కొరియా నుండి అమెరికా, చైనా, జపాన్ వరకు ప్రపంచ చిప్ తయారీ దేశాలు ఎలక్ట్రిక్ మొబిలిటీ, అధునాతన కంప్యూటింగ్ వంటి భవిష్యత్ సాంకేతిక పరిజ్ఞానాలకు సరఫరాలను పొందేందుకు తమ సామర్థ్యాలను విస్తరించుకోవడానికి బిలియన్ల డాలర్లు ఖర్చు చేస్తున్న సమయంలో భారత్ కూడా తగ్గేదేలే అంటోంది. భారత్ బలాలు మూలధన పెట్టుబడికి మించి ఉన్నాయని, ఇంజనీరింగ్ ప్రతిభ, పరిణతి చెందిన డిజైన్ లోతును కలిగి ఉన్నాయని